ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 03RD JUNE 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 77 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 03 జూన్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 77 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

- ఆర్ అండ్ బిలో 222 ఖాళీ ఇంజనీర్ల భర్తీ
- నోటిఫికేషన్ ఇచ్చిన టిజి పబ్లిక్ సర్వీస్ కమిషన్

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరో కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకు ఇది మంచి అవకాశంగా మారనుంది. రోడ్లు, భవనాల శాఖలో మొత్తం 222 ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్‌లో

➤ 2వ పేజిలో..

## కర్నాటక సిఎంగా నేడు శివకుమార్ ప్రమాణం

- ఆయనతో పాటు మరో పదిమంది మంత్రులకు అవకాశం
- లోక్‌భవన్‌లో సాయంత్రం 4గంటలకు ప్రమాణ కార్యక్రమం
- రాహుల్ సహా పలువురు కాంగ్రెస్ నేతల హాజరు



బెంగళూరు,జూన్2 కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ 3న బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు మరో 10 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం

➤ మిగతా 2వ పేజిలో..



## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదు

- తమతో పోటీకి దిగే ప్రత్యర్థులే లేరు
- రాష్ట్ర అభివృద్ధికి కేబినేట్ జట్టుగా పనిచేస్తోంది
- తామంతా నూరుశాతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- ధాన్యం సేకరణ వైఫల్యం మమ్మాటికీ బిజెపిదే
- మీడియతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

➤ మిగతా 2వ పేజిలో..



## నాలుగు కోట్ల ప్రజల జాగీరు తెలంగాణ

- నీ అయ్య జాగీర్ కాదు మిస్టర్ పవన్
- తెలంగాణపై అక్కసు వెళ్లగక్కడమే తెలుసు
- పవన్ మీడియా వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం

హైదరాబాద్,జూన్2: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు.. నీ అయ్యా జాగీరు కాదంటూ జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసిన

➤ మిగతా 2వ పేజిలో..



## అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలు

**ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**

హైదరాబాద్,జూన్2 అమరవీరుల త్యాగాలకు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలకు ప్రతీక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం లోక్‌భవన్‌లో గవర్నర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. ఆధునిక తెలంగాణ నిర్మాణానికి పునాదులు వేసిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా స్మరించుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అనే సూక్తిని ప్రస్తావిస్తూ, జన్మభూమి స్వర్గం కంటే గొప్పదని

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ కోటి రత్నాల వీణ

- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం



హైదరాబాద్, జూన్ 2 : తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి

➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ సంస్కృతిని ముందుకు తీసుకెళతాం

- అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఢిల్లీలో తెలంగాణ అవరతణ వేడుకల్లో నితిన్ నబీ

న్యూఢిల్లీ,జూన్2: తెలంగాణ అభివృద్ధి, సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లాలన్నది బీజేపీ సంకల్పం' అని బిజెపి జాతాయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. పీఎం కిసాన్ యోజన ,ముద్ర లోన్లు, జన్ ధన్ ఖాతాలు అందించాం. మౌలిక వసతులు,రోడ్లు, రహదారులు ,రైల్వేలైన్లు ఏర్పాటు చేస్తున్నాం. వికసిత భారత్ కావాలంటే వికసిత తెలంగాణ కావాలి. ఒక అవినీతి పరుడు చేతుల్లోంచి మరో అవినీతి పరుడి చేతుల్లోకి వెళ్ళింది. తెలంగాణ కలలను సాకారం చేస్తాం' అని నితిన్ నబీన్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలానే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు.



## కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు

- తెలంగాణ భవన్‌లో అవతరణ వేడుకలు
- ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు

హైదరాబాద్, జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు చేస్తూ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై తన అభిప్రాయాలను వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు, తప్పుడు హామీలు, విష ప్రచారాలతో అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన

➤ మిగతా 2వ పేజిలో..

## జనసేన పుట్టిందే తెలంగాణలో

- అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు



మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ

హైదరాబాద్,జూన్2 తెలంగాణలో జన సేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ కోటి రత్నాల వీణ

➤ మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

కాగా.. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. హనుమకొండలో అమరవీరుల స్థూపానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్ద నివాళి అర్పించి జెండాను ఆవిష్కరించారు. నల్గొండ క్లాక్ టవర్ కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళి అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పుష్పాలతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయపతాకావిష్కరణ చేశారు. నల్గొండలోని కలెక్టరేట్?లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్గొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ కూడా ముందుకు సాగదన్నారు. నల్గొండ కేవలం జిల్లా కాదని విప్లవాల పురిటి గడ్డ, అన్యాయంపై తిరగబడ్డ వీరుల అడ్డా అని వెంకట్?రెడ్డి చెప్పారు. నా భూమి జోలికొస్తే ఆ భూమిలోనే నీ గోరి కడతాం అని దొరల గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు. నల్గొండ గడ్డ మన పిల్లలు లాఠీ దెబ్బలు తింటే, శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేదని అన్నారు. తానేప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని నాడు మంత్రి పదవిని విసిరికొట్టి ఉద్యమంలోకి దిగిన చరిత్ర తనదన్నారు.

## జనసేన పుట్టిందే తెలంగాణలో

➤ మొదటి పేజీ తరువాయి

ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించానని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు. తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడెన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదు

ఖమ్మం,జూన్2: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై మీడియా దృష్టి పెట్టాలని.. ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి ఒక్కరూ సర్ మ్యాపింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణ అవతరణ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులే లేరని వ్యాఖ్యానించారు. 'రైతు వ్యతిరేక పార్టీ భాజపానే. పని చేసే పార్టీలకు ప్రచారం అవసరం లేదు. అసెంబ్లీ, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో మా సత్తా చూపించాం. జిల్లా పరిషత్ ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించే అంశంపై ప్రభుత్వం చాలా బలంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రస్తుత తెలంగాణ మంత్రివర్గం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక టీమ్‌లా అద్భుతంగా పనిచేస్తోందని డిప్యూటీ సీఎం కొనియాడారు. అందరి లక్ష్యం తెలంగాణ అభివృద్ధి మాత్రమేనని, క్షేత్రస్థాయిలో పనిచేసే పార్టీలకు ఎలాంటి ఆర్భాటపు ప్రచారాలు అవసరం లేదని, ప్రజలకు సేవ చేయడమే తమ మొదటి ప్రాధాన్యతని స్పష్టం చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ , మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుందని గుర్తు చేస్తూ.. ప్రస్తుత ప్రభుత్వ పాలనకు తాను వంద శాతం మార్కులు వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇదే ఊపుతో రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికలపై కూడా ప్రభుత్వం త్వరలోనే సరైన నిర్ణయం తీసుకుంటుందని, 2028 లో జరిగే తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులే ఎవరూ లేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, రాజకీయ పరిణామాలు , ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా అధికారులు పనిచేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకం అత్యంత అద్భుతంగా నడుస్తోందని, ప్రజలందరూ ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఈ పథకం సజావుగా సాగడం కోసం ప్రభుత్వం ప్రతి నెలా 150 కోట్ల నిధులను కేటాయిస్తోందని వెల్లడించారు. ఈ పథకం ద్వారా పేదలకు 10 లక్షల వరకు వైద్య బీమా కవరేజ్ లభిస్తుందని, ప్రభుత్వంలో పూర్తి బాధ్యతాయుతమైన విధివిధానాలు ఉన్నాయని చెప్పారు. వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి వీలుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో కొత్తగా 10 వేల బెడ్‌లను పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంట్ మీటర్లు పెట్టబోమని, ఉచిత కరెంట్ అందించి తీరుతామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై ప్రతిపక్షాలు నోరు మెదపకపోవడమే భవిష్యత్తులో తమ విజయానికి నిదర్శనమని భట్టి విక్రమార్క అన్నారు. అలాగే, సమాజంలో ఓట్ల గల్లంతు వ్యవహారంపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఓటర్ల మ్యాపింగ్ , అన్-మ్యాపింగ్ పక్రియలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న 'ఇందిరమ్మ జీవిత బీమా పథకం' రాష్ట్రంలోని లబ్దిదారులందరికీ ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని భరోసా ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. దేశంలో మొదటి నుండి గోదాములలో స్టాక్ ఉంచడం నేరమైనప్పటికీ, బీజేపీ ప్రభుత్వం మాత్రం అదానీ, అంబానీ లాంటి పెద్ద కార్పొరేట్ సంస్థలకు గోదాములు పెట్టుకునేలా లబ్ది చేకూర్చిందని ఆరోపించారు. తెలంగాణ బీజేపీ నేతలు ఇక్కడ రాజకీయాలు మాట్లాడటం మానేసి.. కేంద్రం ద్వారా ముందుగా ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూడాలని, ఆ తర్వాతే ఇతర విషయాల గురించి మాట్లాడాలని డిప్యూటీ సీఎం గట్టిగా హితవు పలికారు.

## తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

భాగంగా 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు, 19 ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి జూన్ 18 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎఇఇ పోస్టులకు జూలై 13 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు జూలై 15 వరకు గడువు కల్పించారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, వయోపరిమితి, ఇతర నిబంధనలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. నియామక పక్రియలో భాగంగా రాత పరీక్షలను ఆగస్టు 10 నుంచి 17 వరకు నిర్వహించనున్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులను తుది ఎంపికకు పరిగణలోకి తీసుకుంటారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ అధికారిక నోటిఫికేషన్‌ను పరిశీలించాలని సూచిస్తున్నారు.

### నాలుగు కోట్ల ప్రజల

## జాగీరు తెలంగాణ

వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్ వేదికగా స్పందించారు. మిస్టర్ పవన్ కళ్యాణ్.. ఇది మా అయ్య జాగీరే అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ ఇక్కడికి వచ్చి పీకేదేంటని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్ అని అభివర్ణించారు. తన దగ్గర డబ్బులు ఉంటే తాను కూడా పవన్‌తో ఒక క్యారెక్టర్ చేయిస్తానన్నారు. తెలంగాణపై పవన్ కళ్యాణ్ మరోసారి అక్కసు వెళ్లగక్కారంటూ మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తి పవన్ అని తెలిపారు. గద్దర్‌కు కారు కొనిచ్చా అని చెప్పినందుకు ముందు క్షమాపణ చెప్పాలంటూ పవన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. చనిపోయిన వారి గురించి మాట్లాడాల్సిన అవసరం ఏంటని ఏపీ డిప్యూటీ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. తనకి ఆంధ్రాలోనే దిక్కు లేదని పవన్ చెప్పుకున్నాడని వ్యంగ్యంగా అన్నారు. ఉద్యమ సమయంలో కూడా ఆంధ్రా వాళ్ళని మేం ఏం అనలేదని పేర్కొన్నారు. మేం ఆంధ్రా వాళ్ళని ఏదో అన్నట్టు పవన్ కల్యాణ్ అబద్దాలు చెబుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో ఏ బిల్లు చేసినా తలుపులు మూసే పాస్ చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. కొండగట్టుకు ఇచ్చిన పైసలు మీ అయ్యా జాగీరా? అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీటింగ్ పెట్టడం గెలకడం కాదా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ తిరిగితే జనాలు వస్తారు కానీ ఓట్లు వేయరని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ వచ్చినా, పోయినా మాకేం సంబంధం లేదన్నారు. తెలంగాణ ఎప్పుడైనా ఏపీ ప్రజలను స్వాగతిస్తూనే ఉంటుందని చెప్పారు. సినిమా నటుడిగా పవన్ ఎక్కడ తిరిగినా తమకేం ఇబ్బంది లేదన్నారు. పవన్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ద్వంద్వ వైఖరిని అద్దం పడుతున్నాయని విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌వేదికగా పోస్ట్ చేశారు. ఆంధప్రదేశ్‌లో పవన్ కల్యాణ్‌ది 'జనసేన' పార్టీ అని.. తెలంగాణలో బీజేపీ 'భజన సేన' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో నిరుద్యోగంపై కొట్లాడుతానని అన్న పవన్ కల్యాణ్‌కి.. కేంద్ర ప్రభుత్వం కారణంగా పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, పేపర్ లీక్ ఘటనలు కనిపించడం లేదా? అని నిలదీశారు. ఒకవేళ కనిపించినా నిలబడి కొట్లాడటానికి కాళ్ళు లేవట్లేవా?? అంటూ ఘాటుగా స్పందించారు. పవన్ ద్వంద్వ వైఖరికి ఎందుకని ప్రశ్నించారు. 'ఇది తెలంగాణ జాతి.. అమ్మలా ఆదరించడం తెలుసు.. తెలంగాణలో కుట్రలు చేస్తే అమ్మోరులా దహించడమూ తెలుసు' అంటూ పవన్‌ను హెచ్చరిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు

హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశ నుంచి వెనక్కి నెట్టిందని అన్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులకు సరైన మద్దతు లేకపోవడం, పంటల కొనుగోళ్లలో జాప్యం, ఎరువుల సమస్యలు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టాయని ఆరోపించారు. రైతుబంధు వంటి పథకాల అమలులో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ వెనుకబడుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పెట్టుబడిదారులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఉండేదని, ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు.

### కర్నాటక సిఎంగా నేడు

## శివకుమార్ ప్రమాణం

చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో డీకే శివకుమార్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారంనాడు చర్చలు జరిపిన అనంతరం తొలివిడత క్యాబినెట్ కూర్పునకు సంబంధించిన కసరత్తు పూర్తయినట్టు చెబుతున్నారు. కొద్ది రోజుల వ్యవధిలోనే మంత్రివర్గ విస్తరణ కూడా ఉంటుందని ఆ వర్గాలు తెలిపాయి. బెంగళూరులోని లోక్ భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, పలువురు సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. డీకే శివకుమార్‌తో పాటు ప్రమాణస్వీకారం చేసేవారిలో..కేజే జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరేగౌడ, యూటీ ఖదెర్, మల్లనగౌడ బసనగౌడ పాటిల్, సతీష్ జార్కిహోళి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, లక్ష్మీ బెబ్బాల్కర్‌లు ఉన్నారు.పరిమిత అతిథుల సమక్షంలో నిరాడంబరంగా ఈ కార్యక్రమం నిర్వహించాలనుకుంటున్నట్లు శివుమార్ తెలిపారు. పార్టీ కార్యకర్తగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన తాను సీఎం స్థాయికి ఎదగడం వెనక గాంధీ కుటుంబం ఉందని డీకే శివకుమార్ పేర్కొన్నారు. ఒక యువ కార్యకర్తగా తనలోని సామర్థ్యాన్ని దివంగత పీఎం రాజీవ్ గాంధీ గుర్తించారని అన్నారు. జీవితాన్ని ఏవిధంగా ప్రజా సేవకు అంకితం చేయాలి, ప్రజల హక్కుల కోసం ఎలా పోరాడాలి అనే ఎన్నో విషయాలపై తనకు మార్గదర్శనం చేశారన్నారు. రాజకీయ జీవితం క్లిష్ట దశల్లో ఉన్నప్పుడు సోనియాగాంధీ అందించిన మద్దతే తనను ముందుకు నడిపిందన్నారు. రాహుల్ గాంధీ నుంచి ప్రజాస్వామ్య విలువలు, అన్యాయాన్ని వ్యతిరేకించే వైఖరిని నేర్చుకున్నానని పేర్కొన్నారు. నిజమైన నాయకులు కేవలం విజయాలు సాధించిన సమయాల్లోనే అండగా నిలబడరని.. అత్యంత కష్ట సమయాల్లోనూ పక్కనే ఉంటారని అన్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేసినా సీఎం బంగ్లాలోనే ఆయన నివాసం ఉండనున్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో సీఎంగా ఎన్నికైన వారికి అధికారిక బంగ్లా అయిన 'కావేరి'ని నివాసంగా కేటాయిస్తారు. అయితే సిద్ధూ-డీకేల మధ్య ఒప్పందం ప్రకారం సిద్ధరామయ్య సీఎం పదవికి రాజీనామా చేసినప్పటికీ 2028 సంవత్సరం వరకు కావేరి బంగ్లాలోనే ఉండనున్నారు. ఈ క్రమంలో నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న డీకేకు వేరే అధికారిక నివాసం ఏర్పాటుచేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అప్పటివరకు డీకే తన ప్రైవేటు నివాసంలోనే ఉంటూ అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలు

పేర్కొన్నారు. తెలంగాణ శతాబ్దాల నాటి సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ వ్యవసాయ వారసత్వం రాష్ట్ర అసలైన జీవనాడిగా నిలిచాయని గవర్నర్ అన్నారు. కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువుల నుంచి నేటి ఆధునిక సాగునీటి ప్రాజెక్టుల వరకు రైతాంగం చేసిన కృషి తెలంగాణను సస్యశ్యామలం చేసిందని కొనియాడారు. వ్యవసాయ రంగంతో పాటు ఐటీ, ఫార్మా, స్టార్టప్ తదితర రంగాల్లో తెలంగాణ అంతర్జాతీయ గుర్తింపు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, 'సర్వే భవంతు సుఖినః' అనే ఆదర్శ స్ఫూర్తితో గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం, నగరాల ఆధునికీకరణ సమపాళ్లలో సాగుతూ సుసంపన్న తెలంగాణ నిర్మాణం జరగాలని గవర్నర్ ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని గవర్నర్ ఆకాంక్షించారు. వేడుకల్లో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణా చారి, లోక్ భవన్ అధికారులు, ఉద్యోగులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణకు ప్రాణదాత సోనియా గాంధీ కొలుగూరి రాజు



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూన్ 02/అక్షరం న్యూస్:-

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రధాన కారకురాలు సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని అంబేద్కర్ కూడలిలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాణదాత సోనియా గాంధీ" అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కొలుగూరి రాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివక్షకు గురైన తెలంగాణ ప్రాంత ప్రజలు దాదాపు ఆరు దశాబ్దాల పాటు సాగించిన ఉద్యమ ఫలితంగా సోనియా గాంధీ నాయకత్వంలో 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని అప్పగించారని అయితే పదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధిపై ఆశించిన స్థాయిలో ఫలితాలు చూపలేకపోయిందని విమర్శించారు. అందుకే ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ముల్కనూరులోని అమరవీరుల స్తూపమే బీఆర్ఎస్



ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని. పదేళ్ల పాలనలో అమరవీరుల త్యాగాలను గుర్తించే చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్క పార్టీ వల్ల కాకుండా అన్ని వర్గాల ప్రజల సమిష్టి పోరాట ఫలితంగా సాధ్యమైందని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సోనియా గాంధీ పాత్రను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జపురి అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్, ఊస కోయిల ప్రకాష్, డా. ఎదులపురం తిరుపతి, మంగ రామచంద్రం, చిదురాల స్వరూప్, జక్కుల అనిల్, చిట్కూరి అనిల్, మాడుగుల గోపి, మురళి, బొల్లంపల్లి రమేష్, డబ్బా శంకర్, గుడికందుల రాజు, బొల్లంపల్లి ప్రకాష్, అంబాల రాజ్‌కుమార్, పచ్చునూరి కర్ణాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్న గద్దల శ్రీ లక్ష్మీ ప్రసన్నకు ఘన సన్మానం



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూన్ 02 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన గద్దల శంకర్ కుమార్తె గద్దల శ్రీ లక్ష్మీ ప్రసన్నకు మంగళవారం గద్దల శంకర్ నివాసంలో మంథని డివిజన్ దళిత బంధు కమిటీ ఆధ్వర్యంలో ఘన పౌర సన్మానం నిర్వహించారు. విద్యా రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచి రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం అందుకోవడం దళిత సమాజానికే గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు.ఇటీవల గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో ఉన్న రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీలో నిర్వహించిన పట్టాభిషేక వేడుకలో, ఇంటర్నేషనల్ లీగల్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ (బి.ఏ ఆనర్స్) కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గద్దల శ్రీ లక్ష్మీ ప్రసన్నకు భారత రాష్ట్రపతి ద్రౌపది మూరము చేతుల మీదుగా బంగారు పతకం లభించింది.ఈ సందర్భంగా మంథని డివిజన్ దళిత బంధు కమిటీ ఆధ్వర్యంలో ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కుల వివక్ష ఇంకా కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యనే లక్ష్యంగా ముందుకు సాగి ఈ స్థాయి విజయాన్ని సాధించడం యువతకు ఆదర్శమని నాయకులు కొనియాడారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, శ్రీ లక్ష్మీ ప్రసన్న సాధించిన ఈ ఘనత మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ దళిత బంధు కమిటీ అధ్యక్షుడు ఊట్ల శ్రీను, రాష్ట్ర దళిత బంధు కార్యదర్శి మంతెన సమ్మన్న, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు పులి రామన్న, డివిజన్ నాయకులు మేకల వెంకటస్వామి, పుల్లూరి తిరుపతి, మడిపల్లి శంకర్, నల్లాల మల్లేష్ దంపతులు తదితరులు పాల్గొని శ్రీ లక్ష్మీ ప్రసన్నను అభినందించారు.

## రాజాపూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ చేసిన సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమరయ్య



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూన్ 02 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం రాజాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాల్లో నిరంతరం సేవలందిస్తున్న సిబ్బంది సేవలను గుర్తిస్తూ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమరయ్య వారి సంక్షేమం కోసం దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. వారి అంకితభావంతో చేసిన సేవల వల్లే గ్రామం పరిశుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని కొనియాడారు. సిబ్బంది సంక్షేమానికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా సిబ్బంది తమ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమరయ్యతో పాటు పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పుల్లెల సుజాత, కాల్వ రజిత శ్రీనివాస్, వార్డు సభ్యులు కన్నూరి శేషికుమార్, పుట్ట లక్ష్మి, పుట్ట సంతు, కాదాచి ఓదమ్మ, రమేష్, కలవేన స్వరూప--రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరపు కిరణ్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## బేగంపేటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూన్ 02 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరి మండలం బేగంపేట గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్వల శంకర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుని వారికి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఉపసర్పంచ్ సందేల రేణుక కుమారస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర పురోగతికి ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## రత్నాపూర్ లో తెలంగాణ జెండా ఎగరవేసిన సర్పంచ్ పల్లె ప్రతిమ





రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 02 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు



రామగిరి, (పెద్దపల్లి జిల్లా), జూన్ 02 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం చెందనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యేరవెల్లి పురుషోత్తం రావు తల్లి లక్ష్మీకాంతమ్మ దశదిన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మీకాంతమ్మ సేవలను స్మరించుకుంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య పటేల్, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, డీసీసీ కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య పటేల్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, సుందిళ్ల గ్రామ సర్పంచ్ మస్కుల నరేందర్ రెడ్డి, రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, ముస్త్యాల మాజీ సర్పంచ్ లావణ్య--నాగరాజు దంపతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు.

## ఊరురా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -02(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ గేయాన్ని ఆలపించారు.రేవన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఫరూక్ బాబు,ఎంపీడీవో కార్యాలయంలో లచ్చాలు ,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ జ్యోతి , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల కార్యాలల లో చైర్మన్లు తన్నీరు బాపు రావు, అన్నం రాజేందర్ రెడ్డీ ,మార్కెట్ కమిటీ లో చేర్మెన్ తలారి రాణి,మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డీ , మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం ,రైతు వేదిక కార్యాలయంలో ఏఓ ,మండల విద్యా వనరుల కార్యాలయంలో విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి ,ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు జెండాను ఎగరవేశారు.తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ వేడుకల్లో అంబేద్కర్ యువజన సంఘాలు,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు,గ్రామైక్య సంఘాలు, నాయకులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## బడిబాట కార్యక్రమం కొరకు గ్రామ సభ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -02(అక్షరం న్యూస్ )

జూన్ 3- నేటి నుండి బడిబాట కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ మండలం లోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభ నిర్వహించాలని ముస్తాబాద్ మండల విద్యాధికారి .ఆయా గ్రామాల సర్పంచ్లను కార్యదర్శులను కోరారు ఈ విద్యా సంవత్సరం ఎడ్యుకేషన్ కిట్ విద్యార్థులకు ఇస్తున్నారన తెలిపారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.బడిబాట కార్యక్రమం ద్వారా విద్యపై అవగాహన పెంపొందించి, ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా చూడడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

## కేంద్ర విద్యాలయ ఎన్టీపీసీ రామగుండంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూన్ 2: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర విద్యాలయ ఎన్టీపీసీ రామగుండం 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం (క్లాస్--ఞ×) ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. సైన్స్ (ఎంపీసీ, బైపీసీ) మరియు కామర్స్ విభాగాల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.పాఠశాలలో సైన్స్ విభాగంలో మొత్తం 13 సీట్లు, కామర్స్ విభాగంలో 27 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ లేదా సీబీఎస్ఈ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రవేశాలకు అర్హులని తెలిపారు.

విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, ఆధునిక తరగతి గదులు, కంప్యూటర్ మరియు సైన్స్ ప్రయోగశాలల సౌకర్యాలు, సుసంపన్నమైన గ్రంథాలయం, క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా ప్రగతికి అనుకూలమైన వాతావరణం వంటి ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ జూన్ 4న ప్రారంభమై, జూన్ 20 వరకు కొనసాగుతుందని తెలిపారు. సీట్లు పరిమితంగా ఉన్నందున అర్హులైన విద్యార్థులు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రవేశాల వివరాలు, దరఖాస్తు ఫారాలు మరియు ఇతర సమాచారం కోసం పాఠశాల వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, లేదా నేరుగా కేంద్ర విద్యాలయ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ విద్యను అభ్యసించాలని పాఠశాల యాజమాన్యం కోరింది.

# కాలుష్యపు కోరల్లో కరుగుతున్న ట్రాఫిక్ పోలీసుల జీవితాలు

- **ఎండకు ఎండుతూ.. వానలో తడుస్తూ..**

పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్ / జూన్ 2, /అక్షరం న్యూస్ ప్రతినిధి.

(మహమ్మద్ యూసుఫ్ అలీ)

ఎండకు ఎండుతూ.. వాన లో తడుస్తూ, చలిలో వణుకుతూ ..మన కోసం, కేవలం నీ కోసం,నా కోసం మాత్రమే విధులు నిర్వహించే ఏకైక ఉద్యోగి ట్రాఫిక్ పోలీస్. నడిరోడ్డు.. మండుతున్న ఎండ. ఉక్కిరిబిక్కిరి చేసే వాహనాల పొగ, కర్ణ కఠోరమైన హారన్ల మోత. ఈ నరకప్రాయమైన వాతావరణంలో ఒక మనిషి విగ్రహంలా నిలబడి ఉంటాడు. అతనే మన ట్రాఫిక్ పోలీస్. మనం ఏసీ కార్లలో అద్దాలు మూసుకుని వెళ్తున్నప్పుడు, మనం పీల్చడానికి భయపడే విషవాయువులను ఊపిరితిత్తుల నిండా నింపుకుంటూ, మన ప్రయాణాన్ని సుగమం చేసే ఆ 'శ్వేత వర్ణ' సైనికుడి వెనుక ఉన్నది కేవలం ఖాకీ డ్రెస్ మాత్రమే కాదు.. అదొక కరుగుతున్న జీవితం. మన రాష్ట్రం లోని నగరాలు, జిల్లా కేంద్రాలు , ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరాల్లో ట్రాఫిక్ పోలీస్ ఉద్యోగం అంటే కేవలం డ్యూటీ కాదు, అదొక స్లో పాయిజన్ ఉద్యోగం . రోజుకు సగటున 8 నుండి 10 గంటల పాటు వాహనాల ఎగ్జాస్ట్ పైపుల నుండి వచ్చే కార్బన్ మోనాక్సైడ్‌ను పీల్చడం వల్ల, ముప్పై ఏళ్లకే వారి ఊపిరితిత్తులు అరవై ఏళ్ల వృద్ధుడిలా మారిపోతున్నాయి. గణాంకాల కంటే భయంకరమైన నిజం ఏమిటంటే తనకు తెలియకుండానే తన ఆయుషు తగ్గి పోతుందనే పచ్చి నిజం. మన వ్యవస్థలో ట్రాఫిక్ పోలీస్ అంటే అందరికీ లోకువ. విధి నిర్వహణలో భాగంగా ఒక రూల్ బ్రేక్ చేసిన వ్యక్తిని ఆపితే,"నేనెవరో తెలుసా?", "నీ నంబర్ ఎన్టీ ?" అనే బెదిరింపులు,పైగా కనీస మర్యాద లేకుండా ప్రవర్తించడంలోనే హీరోయిజం ఉందనుకునే కొంతమంది యువత . హెల్మెట్ పెట్టుకోమని చెబితే తిట్టేవాళ్లే ఎక్కువ, అది తన ప్రాణ రక్షణ కోసమని గుర్తించే స్పృహ సమాజానికి, ముఖ్యంగా యువత కు లేదు. గంటల తరబడి నిలబడి కాళ్లు వాచిపోయి, వెన్నునొప్పితో నరకం చూస్తున్నా, పంటి బిగువున భరిస్తూ సెల్యూట్ చేసే ఆ చేతులకు మనం ఇచ్చే గౌరవం ఎంతో మనకు మనమే ప్రశ్నించుకోవాలి. లోకమంతా పండుగ చేసుకుంటున్నప్పుడు, రోడ్ల మీద ట్రాఫిక్ పోలీస్ మాత్రం మరింత అప్రమత్తంగా ఉండాలి. అందరూ కుటుంబంతో కలిసి భోజనం చేస్తుంటే, వీరు మాత్రం రోడ్డు పక్కన నిలబడి దుమ్ములో ప్యాకెట్ అన్నం తింటుంటారు. వారి పిల్లల స్కూల్ ఫంక్షన్లకు వెళ్లలేరు, భార్య అనారోగ్యంతో ఉంటే పక్కన ఉండలేరు. "అందరూ క్షేమంగా ఇళ్లకు చేరాలి" అనే ఆశయం వెనుక, వారి కుటుంబాలు ఒంటరి గా మిగిలిపోతున్నాయి. ప్రభుత్వం ఇచ్చే అలవెన్సులు, మెడికల్ క్యాంపులు వారి శారీరక శ్రమకు సరితూగవు. గ్రీన్ ఛానల్స్, డ్రోన్ టెక్నాలజీలు వచ్చినా క్షేత్రస్థాయిలో కానిస్టేబుల్ పడే కష్టం తగ్గలేదు.కూలింగ్ గ్లాసెస్, మాస్కులు ఇవ్వడమే కాకుండా, వారికి పని గంటల తగ్గింపు తక్షణ అవసరం. ప్రతి జంక్షన్‌లో కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీరు కల్పించడం పాలకుల బాధ్యత. ట్రాఫిక్ పోలీస్ అంటే చలాన్లు రాసే యంత్రం కాదు. అతను కూడా రక్తమాంసాలు ఉన్న మనిషి. సిగ్నల్ దగ్గర ఆగినప్పుడు చిరాకు పడకుండా, రూల్స్ పాటించి అతనికి సహకరిస్తే.. అది మనం ఇచ్చే అతిపెద్ద బహుమతి. రేపు మీరు రోడ్డు మీద వైట్ యూనిఫాం వేసుకున్న పోలీస్ కనిపిస్తే, ఒక్క నిమిషం ఆలోచించండి.. అతను అక్కడ నిలబడి ఉన్నాడు కాబట్టే మనం ఇంటికి క్షేమంగా చేరుకోగలుగుతున్నామని..మండుతున్న ఎండల్లో నిలబడి ట్రాఫిక్ ను కంట్రోల్ చేస్తున్న ట్రాఫిక్ పోలీస్ ను చూసి మదనపడి. రాస్తున్న ఈ కథనం. ఇది చదివి కొందరి లో నైనా ట్రాఫిక్ పోలీస్ విధుల నిర్వహణ పై గౌరవం పెరుగుతుందని ఆశిద్దాం.



## బీ ఆర్ ఎస్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -02(అక్షరం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర వీరులనులి స్మరించుకుంటూ...

వారి త్యాగ ఫలితంగాసాకారమైన స్వప్న తెలంగాణకు నేడు 12 సంవత్సరాలఐనా సందర్భంగా .తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను బీఆర్ఎస్ పార్టీ జెండాను ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో ,ఎగురావేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, పరిపాలనా రంగాల్లో కొత్త రాష్ట్రం విశేష పురోగతి సాధించిందని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర అభివృద్ధి మోడల్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -02(అక్షరం న్యూస్ )

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రం లో బీజేపీ మండల శాఖ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుని నివాళులర్పించారు.రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గోపి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, ఉపాధ్యక్షులు కసోడి రమేష్,పోత్గల్ ఉప సర్పంచ్ కోల కృష్ణా,మీసా స్వామి,దిటి సత్యం పద్మ, అనిల్, వేణుగోపాల్, కటకం మహేష్,కదిరే తిరుపతి, పప్పుల శ్రీకాంత్, చిర్రం మహేష్,ఉమ్మనవేణి ధను, తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సెస్ కార్యలయం లో ఆవిర్భావ వేడుకలు.. జెండా ఎగురవేసిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -02(అక్షరం న్యూస్ )

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారుఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక సంవత్సరాల పాటు సాగిన ఉద్యమాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని వారి పోరాట ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు.తెలంగాణ ఉద్యమం ప్రజల ఆత్మగౌరవ పోరాటమని,విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములై రాష్ట్ర సాధనకు కృషి చేశారని గుర్తుచేశారు. అమరవీరులఆశయాలకుఅనుగుణంగా తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ విష్ణు తేజ, ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ముస్తాబాద్ సర్పంచ్, సెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ అటవీ శాఖాధికారిగా ఎస్. వంశీకృష్ణ బాధ్యతల స్వీకరణ




మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ జూన్ 2(అక్షరం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల వేళ కొత్తగూడ మండల అటవీ శాఖాధికారి (ఎఫ్ఆర్ఓ)గా ఎస్. వంశీకృష్ణ గారు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ములుగు జిల్లా వాజేడు, వెంకటపురం మండలాల్లో ఎఫ్.ఆర్.ఓగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన వంశీకృష్ణ, అక్కడ నుండి బదిలీపై కొత్తగూడకు వచ్చారు. ఈ సందర్భంగా కొత్తగూడ అటవీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎఫ్.ఆర్.ఓ వంశీకృష్ణ గారికి, అటవీ శాఖ సిబ్బంది మరియు అధికారులు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన పదవీ బాధ్యతలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## సి ఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం...ఆపదలో అండగా ప్రజా ప్రభుత్వం...



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూన్ 3(అక్షరం న్యూస్ )

గంగారం మండలం లోని ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ కోమట్ల గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గుంట రామారావు ఉప సర్పంచ్ రాధారపు కొమురయ్య మరియు పార్టీ సీనియర్ నాయకులు మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు భూక్య ఉమా గారి సూచనల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో గంగారం మండలంలో కోమట్లగూడెం గ్రామపంచాయతీ పెద్దయేల్లాపురం గ్రామానికి చెందిన తక్కెళ్ళపల్లి కేశవరావు కు 93000/ రూపాయల విలువ గల చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ బృందం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంగన్వాడీ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



రామగిరి, (పెద్దపెల్లి జిల్లా) జూన్ 2 అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ఎదుట ఉన్న అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాభిషేకం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, తెలంగాణ తొలి మరియు చివరి దశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ నూనే రాజేశం ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, బి. వనజ రాణి, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు సిలివేరి సుధాకర్, కమాన్పూర్ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి, ఎన్. మల్లేశ్వరి, సీహెచ్. ప్రతాప్ రెడ్డి, కొండ సమ్మయ్య, ఆవునూరి నరసయ్య, కీర్తి లక్ష్మీనారాయణ, ఏ. ప్రకాష్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తూ పలువురు నాయకులు ప్రసంగాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలను స్మరించుకుంటూ ఉద్యమ గీతాలు ఆలపించారు. మాటలతో, పాటలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా**




శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి ప్రాంతంలో గచ్చిబౌలి మాజీ వార్డు సభ్యుడు రాగం జంగయ్య యాదవ్ , నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ సంయుక్తంగా జాతీయ జెండాతో పాటు తెలంగాణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల సంకల్పం, ఐక్యత, పోరాట పటిమ ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని ఆకాంక్షించారు.అలాగే తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులైన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారిని తెలంగాణ రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సేవలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, అంజమ్మ, చెన్నం రాజు, రాజు ముదిరాజ్, లక్ష్మణ్ రావు, గద్దర్ రాజు, భిక్షపతి, శామ్లెట్ శ్రీనివాస్, శ్రీనివాస్, భీమ్ రాజ్, యాదగిరి, నారాయణ, వెంకట్ రెడ్డి, రాణి, కృష్ణారావు, రవికుమార్, సాయిరాం, సంభా, అరుణ్, శేఖర్, సంతోష్, సురేష్, సురేష్ కుమార్, శ్రీకాంత్, తాహెర్, నర్సింహా, నర్సి, బురాన్, అలీం, లియాకత్, బాలమణి, మాధవి, రాజేశ్వరి బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదంతో నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం ఇవ్వాలి

- ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాదం తిరుపతి..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ జూన్ 02/అక్షరం న్యూస్:–
భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో పంటలు, తోటలు, వ్యవసాయ పరికరాలు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాదం తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సూర్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదురు గాలుల కారణంగా విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి మంటలు చెలరేగడంతో కొత్తపల్లి గ్రామ శివారులో సుమారు 20 ఎకరాల మేర పంటలు దగ్ధమయ్యాయని తెలిపారు. పంటలతో పాటు బోరుబావులు డిప్ పైపులు, పైప్‌లైన్లు, టేకు చెట్లు, గడ్డివాములు, వడ్ల కల్లాలు, వడ్ల సంచులు అగ్నికి ఆహుతయ్యాయని చెప్పారు. రెండు ఎకరాలకు పైగా ఉన్న మామిడి తోట కూడా పూర్తిగా కాలిపోయిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 20 లక్షల మేర ఆస్తి, పంట నష్టం సంభవించిందని ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్లముందే కాలిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని అన్నారు. బాధిత కుటుంబాలకు కనీసం రూ. 2 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అగ్నిప్రమాద సమయంలో స్పందించాల్సిన అగ్నిమాపక సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అగ్నిమాపక, విద్యుత్ శాఖ సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి సకాలంలో పరిహారం అందించాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ రాజేష్ నాయక్, యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మనోజ్, రైతు నాయకులు రాజేందర్ నాయక్, రైతులు పున్నం రవి, మాదం రాజు, రాకేష్, అనిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూన్ 2 (అక్షరం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరి మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ ప్రభుత్వాలకు దక్కిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు పదేళ్ల పాటు దొరల గడీల పాలనను చూశారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నిజాం రాజుల పాలనను తలపిస్తోందని అన్నారు. రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం వరి మరియు మక్కల కొనుగోళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కట్టింగుల పేరిట రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఒక్కో ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాళ్ల ధాన్యం కోత విధించడం వల్ల రూ. 5 వేల నుంచి రూ. 6 వేల వరకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడం, ఇండస్ట్రియల్ పార్కుల పేరుతో రైతుల భూములను సేకరించడం పట్ల ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపుతోందని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం లేదని ఆరోపించారు. తెలంగాణలో ప్రస్తుతం కొనసాగుతున్న పాలనకు త్వరలో ముగింపు పలికి ప్రజల ఆశయాలకు అనుగుణమైన పరిపాలన ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, కార్యదర్శి కొత్త కమలాకర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మైదానం సందీప్, పార్టీ నాయకులు సాయిరాం, ఆదిత్య, చందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఉత్తమ ఉద్యోగులకు సన్మానం -- తెలంగాణ రన్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి



రామగిరి, (పెద్దపల్లి జిల్లా), జూన్ 2 (అక్షరం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం–3 (ఆర్‌జీ–3), అడ్రియాల ప్రాజెక్టు (ఏపీఏ) ఏరియాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్‌జీ–3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఏపీఏ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ఉదయం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం క్రీడా ప్రాంగణం నుంచి జీఎం కార్యాలయం వరకు నిర్వహించిన "తెలంగాణ రన్"లో అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సేవా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ధూంధాం పాటలు, జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం నిర్వహించిన సభా కార్యక్రమంలో అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం బొగ్గు ఉత్పత్తి, సరఫరాతో పాటు సోలార్ విద్యుత్ రంగంలోనూ సంస్థ ముందంజలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అమరవీరుల త్యాగాలు కారణమని గుర్తుచేస్తూ అందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అలాగే కోల్ ఇండియా స్థాయిలో వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన ఉద్యోగులను అభినందించి సత్కరించారు. ఉత్తమ సేవా సభ్యులకు బహుమతులు అందజేశారు. అనంతరం స్థానిక కళాకారులు తెలంగాణ జానపద గీతాలను ఆలపించగా, సింగరేణి ఉద్యోగులు, విద్యార్థులు, సేవా సభ్యులు జానపద నృత్యాలతో అలరించారు. జబర్దస్త్ వెంకీ మంకీ టీమ్ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు ఎం. రామచంద్రరెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్లు సుధాకర్‌రెడ్డి, యాదయ్య, ఎస్‌వోటు జీఎంలు బి.వి. సత్యనారాయణ, బండి సత్యనారాయణ, సేవా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, ప్రాజెక్టు అధికారులు, విభాగాధిపతులు, వివిధ గనుల అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో జ్యోతి ఫంక్షన్ హాల్, పీటీఎస్‌లో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, అధికారులు మరియు ఇతర ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రాజెక్టు జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) ముకుల్ రాయ్‌ను సీఐఎస్ఎఫ్ సిబ్బంది గౌరవ వందనంతో జాతీయ పతాక స్థలం వరకు తీసుకువెళ్లారు. అనంతరం ఆయన తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉద్యోగులు, అతిథులకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథులు, ఇతర గౌరవ అతిథుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను మరింత ప్రత్యేకంగా నిర్వహించారు. ఎన్టీపీసీ కార్మిక్ సంఘ్, ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్, ఎన్టీపీసీ ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, నియర్ (చీజూూ=), సెంట్రల్ ఎన్‌బీసీ సభ్యుల ప్రతినిధులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాముఖ్యతను వివరించి, రాష్ట్రం సాధించిన అభివృద్ధి, ఎ ్ ు ం ో గ ్ తి ని కొనియాడారు. ముఖ్య అతిథి ముకుల్ రాయ్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, సుస్థిర అభివృద్ధి, కార్యనిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలు, దేశ నిర్మాణంలో ఎన్టీపీసీ తన నిబద్ధతను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా ఐక్యత, అభివృద్ధి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా బెలూన్లను ఆకాశంలోకి విడుదల చేశారు. అనంతరం కృతజ్ఞతా ప్రసంగం, జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వం, రాష్ట్ర సాధించిన విజయాలను స్మరించుకుంటూ, ఉద్యోగుల్లో ఐక్యత, అంకితభావం, సామూహిక అభివృద్ధి స్ఫూర్తిని మరింత బలోపేతం చేసిన కార్యక్రమంగా ఈ వేడుకలు నిలిచాయి.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూన్ 2/అక్షరం న్యూస్:–
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామపంచాయతీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి, ఉప సర్పంచ్ మిర్యాల రాణి రాజు, వార్డు సభ్యులు కలిసి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేసి సన్మానించారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గద్ద కుమారస్వామి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ సిబ్బంది. పారిశుద్ధ్య కార్మికులు, ఉపాధి హామీ కూలీల సేవలు ప్రశంసనీయమని అన్నారు. ప్రజా సంక్షేమం, కార్మికుల సంక్షేమమే గ్రామపంచాయతీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రత్నకుమారి, వార్డు సభ్యులు తూముల చిరంజీవి, సంగెం శ్రీనివాస్, ఊదరి శంకర్, బాకి అయిలమ్మ, గుడికందుల సప్న, మాజీ ఉప సర్పంచ్ గద్ద సంపత్, అంబాల చక్రపాణి, మండ యుగంధర్, జనగాని సమ్మయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## అధికారులతో, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: రామగుండం నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి, అంతర్గాం మండలాల అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై మంగళవారం ఎన్‌టీపీసీ మిలీనియం హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేయాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని తమ మండలాల సమస్యలు, అభివృద్ధి అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు, డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రామగుండం మజీద్ టార్నింగ్ వద్ద కొనసాగుతున్న రోడ్డు నిర్మాణం మరియు డ్రైనేజీ అభివృద్ధి పనులను మంగళవారం సాయంత్రం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను చేపట్టాలని, రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడితే స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే, రామగుండం పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని ప్రాధాన్యతతో చేపడుతున్నామని తెలిపారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మెడికల్ చెకప్ పేరిట కాంట్రాక్ట్ కార్మికులను అన్ఫిట్ చేసే చర్యలు నిలిపివేయాలి.. జేఏసీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను మెడికల్ చెక్ అప్ పేరుతోటి అనేక వేధింపులకు గురి చేస్తున్న ఎన్టిపిసి యాజమాన్యం చర్యలను నిరసిస్తూ మంగళవారం ఎన్టిపిసి ధన్వంతరి హాస్పిటల్ లో కాంట్రాక్టు కార్మికుల మెడికల్ చెక్ అప్ నిలిపివేయాలని కోరుతూ సీఎంవో కి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నాంసాని శంకర్ చిలుక శంకర్ గీట్ల లక్ష్మారెడ్డి బూమల్ల చందర్ దగ్గుల సత్యం చింతల సత్యం ఇజ్జగిరి భూమయ్య 3 దండపాణి శ్రీనివాస్ ఆలేటి శ్రీనివాసు జమీల్ భాయ్ శంకరు పురుషోత్తం డి కృష్ణమూర్తి తో పాటు పలువురు పాల్గొన్నారుకాంట్రాక్టు కార్మికులకు పని స్థలాలలో ఉండే అనేక అసౌకర్యాల కారణంగా ఆరోగ్యం దెబ్బతింటే వారిని అన్ఫిట్ చేసి ఇబ్బందులకు గురి చేయడం సరి అయింది కాదని అన్నారు.

## కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ 128 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..., పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతూ తమ కుమార్తెల వివాహాలను ఆర్థిక ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోగలుగుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### 48వ డివిజన్‌లో బిజెపిలో చేరిన మహిళలకు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కందుల సంధ్యారాణి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గ కార్పొరేషన్ లోని 48వ డివిజన్‌లో లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ అధ్యక్షతన ఎల్తూరి సరిత -- రాజయ్య ఆధ్వర్యంలో పలువురు మహిళలు భారతీయ జనతా పార్టీ (బిజెపి)లో ఘనంగా చేరారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కందుల సంధ్యారాణి, దేశాభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం కోసం బిజెపి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల అభ్యున్నతి, సామాజిక న్యాయం మరియు అన్ని వర్గాల అభివృద్ధి కోసం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. 48వ డివిజన్‌లో మహిళలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం బిజెపి పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని ఆమె అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎల్తూరి సరిత -- రాజయ్య మాట్లాడుతూ, బిజెపి సిద్ధాంతాలు మరియు ప్రజా సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై మహిళలు ఈదునూరి సంధ్య, అనసూర్య, స్వప్న, సుమలత ,సహన ,స్రవంతి ,రాధిక, రాజమౌళి, అను, లావణ్య ,భాగ్య ,తార, మహేశ్వరి, రాధ ,రాజేశ్వరి ,చంద్రకళ, పార్టీలో చేరారని తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది మహిళలు బిజెపిలో చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు తడగొండ నరసన్న ,, మాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్, లక్ష్మీ నగర్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బియ్యాల మహేందర్, ఇదినూరి విక్రమ్, చెర్రీ, వేణు, రాజమౌళి, లక్ష్మణ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం త్యాగాల ఫలితం

- అవినీతి,నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజలకు 24/7 అందుబాటులో ఉండి సేవలు అందిస్తాం : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈ రోజు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా గారు రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు,కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం మనందరికీ గర్వకారణమైన రోజు అని అన్నారు. ఈ రాష్ట్ర సాధన కోసం ఎందరో చేసిన త్యాగాలు, పోరాటాలు, అంకితభావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటూ,రాష్ట్ర సాధన వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించబడిందని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం,మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు తదితర రంగాల్లో రాష్ట్రం ముందడుగు వేసిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు సామాజిక సామరస్యం, శాంతిభద్రతలు కూడా బలోపేతమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని,ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి కష్టపడి పనిచేసినప్పుడే రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలు, అధికారులు, ఉద్యోగులు అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు శాఖ గత మూడు దశాబ్దాలుగా ఎంతో అంకితభావంతో పనిచేస్తోందన్నారు.



ఒకప్పుడు సమస్యాత్మక ప్రాంతాలుగా భావించిన అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొన్నదని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా పగలు,రాత్రి స్వేచ్ఛగా సంచరించే పరిస్థితులు ఏర్పడ్డాయని,ఇది పోలీసు శాఖ నిరంతర కృషి ఫలితమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అవినీతి, నిర్లక్ష్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహిస్తామని చెప్పారు. ప్రజల భద్రత,సంక్షేమం కోసం 24/7 అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సేవా పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఏవో శ్రీనివాస్,ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, వివిధ విభాగాల అధికారులు, ఎస్ఐలు,సిబ్బంది, సీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

### రామగుండం నగరపాలక సంస్థలో

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎం ఎల్ ఎ సహకారంతో రైజిలీగ్ రామగుండంగా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని మేయర్ మహంకాళి స్వామి అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ. అనేక దశాబ్దాల పోరాటం, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, అమరవీరుల ఆత్మబలిదానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిందని అన్నారు. యు పి ఎ చైర్ పర్సన్ గా వ్యవహరించిన సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం కల సాకారమైందని అన్నారు.

అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం విశేష పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యంగా గత రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రం పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు మరియు సంక్షేమ రంగాలలో గణనీయమైన అభివృద్ధిని నమోదు చేసిందని అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, విద్యా ,వైద్య రంగాల బలోపేతం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడుతున్నాయని అన్నారు. రామగుండం నగరశీ "తెలంగాణ రైజింగ్" లక్ష్యాలకు అనుగుణంగా ఎం ఎల్ ఎల్ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆద్వర్యంలో , మంత్రి వర్యులు డి. శ్రీధర్ బాబు సంపూర్ణ సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. పాలక వర్గం వచ్చిన వంద రోజుల కాలంలో రామగుండం నగరాన్ని ఒక అందంమైన పరిశుభ్ర నగరంగా, చెత్త రహిత ప్రాంతంగా తీర్చి దిద్దడానికి ప్రయత్నం ప్రారంబించడం జరిగిందని అన్నారు. ఈ ప్రయత్నంలో కార్పొరేటర్ లతో పాటు నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది చిత్త శుద్దితో పని చేస్తున్నారని అన్నారు.

అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య , కార్పొరేటర్ లు సంతోష్ రావు , దాసరి సాంబమూర్తి , సూర్య , వెంగళ బాపు , గట్ల రమేష్ , రేణికుశీట్ల నిర్మల , చిదురాల నాగరాజు , నెలకంటి రాము , డేవిడ్ రాజు , వడ్లూరి రవి , నాయకులు కజంపురం రాజేందర్ ,మారెల్లి రాజిరెడ్డి , కందుల సతీష్ , డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , డి ఇ ఇ లు అఫ్తాబ్ , జగదీశ్వరుడు , షాభాజ్ , సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి , ఎ ఇ లు జమీల్ , తేజస్విని , మీర్ , చంద్రమౌళి , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంపత్ , ఆర్ ఓ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మౌనిక , నగర పాలక సంస్థ , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ

- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుక.
- పాల్గొని పతాకం ఆవిష్కరించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం /జూన్ 2/ అక్షరం న్యూస్ –:
కొత్తగూడెం పట్టణ రామవరం ప్రాంతంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రామవరం పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద జాతీయ పతాకాన్ని మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం టూ ఇంక్లైన్ ఏరియాలో రామవరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆవిర్భావ వేడుకకు హాజరయ్యారు. సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట గల తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రగతి మైదానంలో గల అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని అణిచివేతను నీళ్ల నిధులు నియామకాల దోపిడి పై నాడు కేసీఆర్ ఉద్యమం ప్రారంభించారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఏ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేసి 14 ఏళ్లపాటు కొట్లాడి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. అనంతరం పదేళ్లపాటు అధికారం చేపట్టి తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని కొనియాడారు. అనంతరం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు 420 అసత్యపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేసీఆర్ కలల తెలంగాణను విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనపట్ల అసహనంతో ఉన్నారని, వచ్చేది గులాబీ జెండా ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి, గడప రాజయ్య కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మండల అధ్యక్షులు హుస్సేన్, మోరే పార్వతి,విజయలక్ష్మి, రామవరం పట్టణ అధ్యక్షులు మాజీ గౌస్,చంద్రయ్య, సూరిబాబు సురేందర్,అశోక్, రాచపల్లి శీను, ఖాజా బక్ష, నగేష్, అన్వర్ కాజా, షమ్మీ, రాజేందర్, పూర్ణ చందర్రావు,లచ్చిరాం, మనోజ్, పాషా,రాజేష్, కిరణ్, సాగర్,కొయ్యడ శ్రీనివాస్ ప్రసాద్, సాగర్, అమన్, షణ్ముఖ్, షోహల్, చాణక్య ప్రసాద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,
- ఎంపీ కడియం కావ్య.



వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / జూన్ 2 / అక్షరం న్యూస్ –:
మంగళవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య జెండావిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, వరంగల్ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనిగల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు, అన్ని కులాలకు, అన్ని మతాలకు మేలు చేరే విధంగా కార్యక్రమాలు తీసుకుంటూ నూతనంగా అన్ని రకమైన పథకాలు ఏర్పాటు చేసుకుంటూ తెలంగాణను సర్వతోముఖాభివృద్ధి వైపు పయనం చేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి మరియు కాంగ్రెస్ పార్టీ రథసారథి మహేష్ కుమార్ గౌడ్ కి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ధన్యవాదాలు తెలుపుతూ ప్రజల కొరకు ఏదైతే సంక్షేమ పథకాలు రూపుదిద్దుకున్నాయో అవన్నీ ప్రజలకు అంది ఏ ఆశయాలతో తెలంగాణను సాధించుకున్నాము ఆ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కట్టుబడి ఉండడంతో పాటు తెలంగాణ తల్లుల కడుపుకోత చూసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ పక్షాన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని చెప్పి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు మాజీ ఎంపీపీ సౌజన్య, చిలువేరు శీను, వరంగల్ జిల్లా యూత్ నాయకులు కొరివి పరమేష్, దాడి శివ, కరాటే ప్రభాకర్, కమల్ పాషా, కోదాటి అనిల్, కరుణాకర్, జన్ను రవి ఎర్రం కమల్ అయితే క్రాంతి, దినేష్, సతీష్, తూల రవి, యాదగిరి, సతీష్, జన్ను జేషన్ తాజమూర్ఖాన్, సత్తార్, అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన.

- జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా.
- ప్రాథమిక పాఠశాల నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు నూతనంగా బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం..
- 1,54,598 మంది రైతులకు రూ.114 కోట్ల 4 లక్షల రైతు భరోసా నిధులు జమ.
- రూ.767 కోట్ల విలువైన 3,23,773 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.
- 1,39,760 కుటుంబాలకు గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్..
- ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా మహిళలకు 193 కోట్లు ఆదా..
- మహిళా సంఘాలకు రూ.507 కోట్లకు పైగా బ్యాంక్ లింకేజ్ రుణాలు..
- 74,157 వ్యవసాయ కనెక్షన్లకు 382 కోట్ల 65 లక్షల సబ్సిడీతో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్.
- రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 14,983 మందికి ఉచిత శస్త్ర చికిత్సలు.
- 6451 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 126 కోట్ల రూపాయలు విడుదల.
- 93 వేల 659 మంది లబ్ధిదారులకు 252.22 కోట్ల చేయూత పెన్షన్ పంపిణీ.
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / జూన్ 02 / అక్షరం న్యూస్ –:
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో భాగంగా ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా సమీకృత కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి పూలమాలలు సమర్పించారు పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని జూన్ 2 నుంచి అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువజనాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నూతనంగా అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు. జిల్లాలోని 547 పాఠశాలల ద్వారా సుమారు 37 వేల మంది విద్యార్థులకు విద్య అందుతోందని, ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో 96 శాతం హాజరు నమోదవుతోందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ.17 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, రూ.66 లక్షలతో భవిత కేంద్రాలను అభివృద్ధి చేశామని, పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 16 పాఠశాలలను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. అభయహస్తం కార్యక్రమం కింద జిల్లాలో 9,823 కొత్త తెల్ల రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 8,978 మంది కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 1,18,953 మంది లబ్ధిదారులకు 4,73,691 గ్యాస్ సిలిండర్లను రూ.14.03 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో మహిళలు రూ.193.35 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో జిల్లాకు మంజూరైన 6,451 ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని, లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.126 కోట్లు జమ చేశామని తెలిపారు. రెండో విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల చొప్పున మొత్తం 6 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 1,39,760 కుటుంబాలకు రూ.135.92 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. మహిళా శక్తి మిషన్ కింద జిల్లాలోని 6,851 స్వయం సహాయక సంఘాలకు రూ.454.66 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు, 1,642 సంఘాలకు రూ.52.90 కోట్ల స్త్రీనిధి రుణాలు అందించామని చెప్పారు. 8,909 సంఘాలకు రూ.18.03 కోట్ల వడ్డీ రాయితీ విడుదల చేశామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 15 అద్దె ఆర్టీసీ బస్సులు, ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్, ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 5,668 మహిళా ఎంటర్‌ప్రైజ్‌లు స్థాపించబడ్డాయని పేర్కొన్నారు. రంగంపల్లి వీ-హబ్ కేంద్రం ద్వారా 376 మందికి శిక్షణ అందించామని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 93,659 మంది లబ్ధిదారులకు రూ.252.22 కోట్ల చేయూత పింఛన్లు అందించామని తెలిపారు. నరేగా కింద రూ.18.21 కోట్ల వ్యయంతో 30,659 కుటుంబాలకు ఉపాధి కల్పించామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 456 మంది రైతులకు రూ.1.92 కోట్ల సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద 1,54,598 మంది రైతులకు రూ.114.04 కోట్ల నిధులు జమ చేశామని చెప్పారు. 50 శాతం సబ్సిడీపై 6,900 క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనాలు పంపిణీ చేశామని తెలిపారు. రైతు బీమా కింద గత రెండు సంవత్సరాల్లో మరణించిన 1,002 మంది రైతు కుటుంబాలకు రూ.44.85 కోట్ల పరిహారం అందించామని పేర్కొన్నారు. 2025-26 యాసంగి సీజన్‌లో 334 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.767.09 కోట్ల విలువైన 3,23,773 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధరను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా 3,472 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ చేపట్టి రూ.1.78 కోట్ల సబ్సిడీ అందించామని, సూక్ష్మ నీటి సేద్య పథకం కింద 1,162 ఎకరాలకు రూ.3.19 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. విద్యుత్ శాఖ ద్వారా జిల్లాలోని 74,157 వ్యవసాయ కనెక్షన్లకు రూ.382.65 కోట్ల సబ్సిడీతో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. పీఎం కుసుమ్ పథకం కింద 9.5 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకం కింద 1,094 సోలార్ రూఫ్‌టాప్‌లను 7.287 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 9 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నందిమేడారం గ్రామాన్ని మోడల్ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేస్తూ రూ.51.28 కోట్లతో 1,486 గృహాలు, 628 వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో రూ.39 కోట్ల 11 లక్షల వ్యయంతో 14,983 మందికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించగా, తెలంగాణ హబ్ డయాగ్నోస్టిక్స్ ద్వారా 95,624 మంది నుంచి 1,72,159 శాంపిల్స్ సేకరించి 3,39,906 పరీక్షలు ఉచితంగా నిర్వహించామని, 108 అంబులెన్స్ ద్వారా 13,937 మందికి, 102 సేవల ద్వారా 16,924 మంది గర్భిణులు, చిన్నారులకు రవాణా సౌకర్యం కల్పించారు. రామగుండం క్రిటికల్ కేర్ భవనం, మేడారం సీహెచ్‌సీ లను ప్రారంభించగా, రూ.51 కోట్లతో జిల్లా ఆసుపత్రి, రూ.26 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రోడ్లు, భవనాల అభివృద్ధికి ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించిందని, జిల్లాలో 102.06 కిలో మీటర్ల మేర 22 డబుల్ రోడ్డు విస్తరణకు రూ.921.93 కోట్లు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. రూ.497.03 కోట్లతో 17 వంతెనల నిర్మాణం, విస్తరణ పనులు చేపట్టగా 9 పూర్తయ్యాయని, వరదలతో దెబ్బతిన్న రహదారులను రూ.31.81 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టి 16 పనులు పూర్తి చేశామని అన్నారు. పెద్దపల్లి--కాల్వ శ్రీరాంపూర్ మార్గంలో రూ.119 కోట్లతో నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు 75 శాతం పూర్తయ్యాయని, అలాగే రూ.160.30 కోట్లతో రామగుండం ఆసుపత్రి భవనం, రూ.104.81 కోట్లతో కోర్ట్ , ఇతర భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు పట్టణాభివృద్ధి రంగంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా మౌలిక సదుపాయాల విస్తరణ చేపడుతోందని, అమృత్-2.0 పథకం కింద జిల్లాలో రూ.289.46 కోట్లతో ఎస్‌టీపీలు, సీవర్ ట్రంక్ మెయిన్‌ల, యూఐడీఎఫ్ నిధుల ద్వారా రూ.226 కోట్లతో మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. డీఎంఎఫ్‌టీ నిధులు రూ.67.59 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, భూగర్భ మురుగు కాలువలు, మంచినీటి పైప్‌లైన్ పనులు అమలులో ఉన్నాయి. మెప్మా ఆధ్వర్యంలో 714 సంఘాలకు రూ.96.52 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు, 34,707 మంది వీధి వ్యాపారులకు రూ.68.32 కోట్ల పీఎం స్వనిధి రుణాలు, 994 సంఘాలకు రూ.21.11 కోట్ల స్త్రీనిధి ఆర్థిక సహాయం అందించామని అన్నారు. మత్స్య శాఖ ద్వారా 26,051 హెక్టార్లలో కోటి 58 లక్షల చేప పిల్లల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రమాదాల్లో మరణించిన 23 మత్స్యకార కుటుంబాలకు రూ.1.15 కోట్ల పరిహారం అందించామని చెప్పారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా 706 అంగన్‌వాడీ కేంద్రాల్లో 3,710 మంది గర్భిణీలు, 2,930 మంది బాలింతలు, 33,441 మంది చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. 153 మంది దివ్యాంగులకు పరికరాలు, 21 మందికి స్వయం ఉపాధి రుణాలు, 9 దివ్యాంగ జంటలకు వివాహ ప్రోత్సాహకాలు అందించామని పేర్కొన్నారు. యువజన, క్రీడా రంగంలో రూ.2.50 కోట్లతో ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు, రూ.1.50 కోట్లతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.పారిశ్రామిక రంగంలో 266 మందికి ఉపాధి కల్పించే 22 పరిశ్రమలకు రూ.11.24 కోట్ల పెట్టుబడులతో టీజీ-ఐపాస్ అనుమతులు మంజూరు చేశామని, పీఎంఈజీపీ కింద 29 యూనిట్లు, టీ-ఐడియా, టీ-ప్రైడ్ ద్వారా 42 పరిశ్రమలకు రూ.7.67 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ఉపాధి కల్పనలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో 3,515 మంది యువత పాల్గొనగా 933 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. అగ్నివీర్ శిక్షణ ద్వారా 47 మంది ఎంపికైనట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ, డిసిపి రాంరెడ్డి, డిఆర్ఓ రాజేశ్వరి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య ,ఆర్డీఓ బి. గంగయ్య, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు,మార్కెట్ చైర్మన్ లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు మరియు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల అశ్వారావుపేటలో ప్రవేశాల కోసం ముమ్మర ప్రచారం

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూన్ 2 / అక్షరం న్యూస్ –: ప్రభుత్వ



జూనియర్ కళాశాల అశ్వారావుపేటలో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. అనిత, అధ్యాపక బృందంతో కలిసి 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కలిసి విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రత్యేకతలు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు.

### గవర్నమెంట్ కాలేజీలో ఉచిత విద్య

ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేయబడుతున్నాయని అధ్యాపకులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని పేర్కొన్నారు.

### అల్పాహారం -- మధ్యాహ్న భోజన పథకాలపై అవగాహన

తెలరాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన పథకాల వల్ల విద్యార్థులు పోషకాహారం పొందడంతో పాటు చదువుపై మరింత దృష్టి సారించే అవకాశం కలుగుతుందని వివరించారు. ఈ పథకాల ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

### ప్రభుత్వ కళాశాలలో చేరాలని సూచన

నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన అధ్యాపకుల సేవలు, మెరుగైన విద్యా వాతావరణం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల అశ్వారావుపేటలో ప్రవేశాలు పొందాలని విద్యార్థులకు సూచించారు.

ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం నారంవారిగూడెం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత నారంవారిగూడెం సర్పంచ్ శ్రీమతి మనుగొండ నాగమణి, పంచాయతీ కార్యదర్శి, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రవేశాల ప్రచారానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది.

## రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలి: సిపిఐ(ఎంఎల్)



భద్రాద్రి కొత్తగూడెం/ అశ్వారావుపేట, జూన్ 2 / అక్షరం న్యూస్ –: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం బచ్చువారిగూడెం పంచాయతీ పరిధిలోని ప్రాజెక్టు, రేగడిగుంపు గ్రామాల్లో మంగళవారం సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ గ్రూప్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మిర్రియాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు ప్రసంగించారు. అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ కమిటీ పిలుపు మేరకు జూన్ 1 నుంచి 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా రైతు సమస్యలపై నిరసనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ముఖ్య డిమాండ్లు రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు అందించాల్ని కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాల్ని రైతులకు సకాలంలో ఎరువులు, పురుగుమందులు సరఫరా చేయాల్ని నకిలీ ఉత్పత్తుల విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, నాసిరకం పురుగుమందుల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు సాగు పనులకు సిద్ధమవుతున్నారని, ఈ సమయంలో ప్రభుత్వం సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలను తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అమలు చేయాలని వారు పేర్కొన్నారు. రైతాంగాన్ని ఆదుకునే చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మండల కార్యదర్శి కంగాల చిన్న వంగరావు, పార్టీ గ్రామ నాయకులు పూసం శారద, ముద్దుగొండ దుర్గారావు, జెట్టి భీమరాజు, జెట్టి లక్ష్మడు, ఆశి ముత్తమ్మ, పులి సుజాత, కొమరం ముత్తమ్మ, జెట్టి కన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం సాకారం మెచ్చా నాగేశ్వరరావు

**అశ్వారావుపేటలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూన్ 2 / అక్షరం న్యూస్ –: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులుతెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను కొనియాడుతూ శ్రద్ధాంజలి ఘటించారు. జాతీయ, పార్టీ జెండాల ఆవిష్కరణరింగ్ రోడ్డు సెంటర్‌లో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించారు. జై తెలంగాణ నినాదాలతో మార్మోగిన కేంద్రంకార్యకర్తలు జై తెలంగాణ నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించగా వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.

తెలంగాణ అభివృద్ధికి గులాబీ జెండానే రక్ష: మెచ్చా

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అమరవీరుల సేవలు చిరస్మరణీయం: కౌన్సిలర్లు

తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమని కౌన్సిలర్లు పేర్కొన్నారు.అనంతరం రింగ్ రోడ్డు సెంటర్‌లో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించిన అనంతరం కార్యకర్తలు “జై తెలంగాణ” నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ఉద్యమ ఆశయాలను కాపాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగాలని పేర్కొన్నారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విశేష కృషి చేసిందన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమానికి గులాబీ జెండానే రక్షగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై విమర్శలు గుప్పించిన ఆయన, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల్లో ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు రవికిరణ్, డా. ఉదయ్ జ్యోతి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత పదేళ్లలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీతారామస్వామి, జూపల్లి రమణరావు, కాసాని నాగశేష పద్మ-చంద్రమోహన్, సంక ప్రసాద్, కౌన్సిలర్లు రవికిరణ్, డా. భూక్యా జ్యోతి-ప్రసాద్‌రావు, మోహన్ రెడ్డి, యూఎస్ ప్రకాశ్‌రావు, మాజీ జెడ్పీటీసీ సున్నం నాగమణి, జుజ్జూరపు శ్రీరామమూర్తి, గూడవర్తి వెంకటేశ్వరరావు సత్యవరపు సంపూర్ణ, మాజీ సర్పంచ్‌లు సాధు జ్యోత్స్నభాయ్, నారం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ స్ఫూర్తితో అభివృద్ధి పథంలో అశ్వారావుపేట



**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అశ్వారావుపేట / జూన్ 2 / అక్షరం న్యూస్ –:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల స్ఫూర్తిని స్మరించుకుంటూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.శాసనసభ్యులు జారె ఆదినారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ద్వారా వారి ఆశయాలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించామని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు.

### విద్యుత్ సదుపాయాల అభివృద్ధి:

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో భాగంగా అశ్వారావుపేట పట్టణంలో మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీటి ద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గి గృహ, వాణిజ్య, వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

### ప్రజారోగ్యానికి ప్రాధాన్యత:

ప్రజారోగ్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

### రక్తదాన శిబిరం ప్రారంభం:

అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమని ఆయన అన్నారు.

రక్తదానం మహాదానమని, ఒక్క రక్తదానం అనేక ప్రాణాలను కాపాడగలదని పేర్కొంటూ ప్రతి యువత సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

### 100 పడకల ఆసుపత్రి పరిశీలన:

అనంతరం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న 100 పడకల నూతన ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. వార్డులు, వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది అవసరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

### సంక్షేమం -- అభివృద్ధి సందేశం:

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సహకారంతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.

### పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609